ప్రజాశక్తి
మంగళవారం 14 అక్టోబర్ 2025

పోలీసు సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ

ప్రజాశక్తి -కంటోన్మెంట్

జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్‌పి ఎఆర్ దామోదర్ తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హతలతో పాటు, ఖచ్చితంగా ఆంగ్ల సబ్జెక్టును భోదన చేయగలిగిన సామర్థ్యం ఉండాలన్నారు. 1 నుంచి 5 తరగతులకు బోధించేందుకు ఒక ఇంగ్లీషు టీచర్ పోస్టు, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు భోదించేందుకు ఒక ఇంగ్లీషు పోస్టు ఖాళీ ఉన్నాయని, బిఇడి, డిఇడి శిక్షణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈనెల 16 ఉదయం 10 గంటలకు పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమో క్లాసులకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 6305883484, 9441022875 నెంబర్లను సంప్రదించాలన్నారు.

పిహెచ్‌సి వైద్యుల సమస్యలపై

నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి- రాజాం

డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు సమ్మె బాట పట్టారు. దీంతో అత్యవసర సేవలు మినహా సాధారణ ఒపి సేవలను ఆపివేశారు. ఇందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని బొద్దాం ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు మహేష్‌బాబు, సిహెచ్‌ఒ ఉషారాణి, హెచ్‌వి శశికిరణ్, యుడిసి గంగారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఆస్పత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలు, గత సంవత్సరం ఉన్నతాధికారులు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని వాటికి విరుద్ధంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆన్ లైన్ సేవలను ఆపివేశామన్నారు. ప్రభుత్వం వైద్యుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారా మిలిటరీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, పాల్గొని సంఘీభావం తెలిపారు.

రాజాం : బొద్దాం పిహెచ్‌సి వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

మెరకముడిదాం: ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా సోమవారం గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. న్యాయపరమైన తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు కోరారు. కమిటీ ఎలాంటి లెక్కల ఆధారంగా ఖాళీ పోస్టులను లెక్క గట్టిందో ఎవరికీ స్పష్టంగా తెలియదని అన్నారు. అనేక యూనియన్లు, ప్రజలు తమ న్యాయపరమైన డిమాండ్లకు మద్దతు తెలుపుతున్నారని వారు తెలిపారు. మా సమస్యలను పరిష్కరించడం ద్వారా రాష్ట్ర పబ్లిక్ హెల్త్ కేర్ వ్యవస్థకు పెద్ద ఎత్తున ఊతమిచ్చినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం పట్ల ఉద్యోగులకు నమ్మకం కలగాలంటే న్యాయపరమైన తమ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని కోరారు.

మెరకముడిదాం.. నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

భోగాపురం : మండలంలోని పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పిహెచ్‌సి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న వైద్యాధికారులకు సంఘీభావం తెలుపుతూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ జయకుమారి, పబ్లిక్ హెల్త్ నర్స్ సావిత్రి, హెల్త్ సూపర్‌వైజర్లు సత్యనారాయణ, బి.కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, స్టాఫ్ నర్సులు ప్రశాంతి, పి. కృష్ణవేణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు బుచ్చి అప్పారావు

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- గొర్రిపాటి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గంట్యాడ

తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి, ఈ ప్రాంత ప్రజల ఏళ్ల నాటి కలను సాకారం చేసిన మహనీయుడు గొర్రిపాటి బుచ్చి అప్పారావు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. తాటిపూడి రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటుచేసిన బుచ్చి అప్పారావు విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ తాటిపూడి రిజర్వాయర్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు అందుతుందని, ఈ ఘనత బుచ్చి అప్పారావు వల్లే సాధ్యమైందని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులను, అధికారులను, ప్రభుత్వాన్ని ఒప్పించి రిజర్వాయరు నిర్మించడమంటే సామాన్యమైన విషయం కాదని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బుచ్చి అప్పారావు వల్లే అది సాధ్యమైందన్నారు.

స్వాతంత్ర పోరాటంలో తనదైన పాత్ర పోషించారని మంత్రి కొనియాడారు. జీవితంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం చేసిన గొర్రిపాటి బుచ్చి అప్పారావు జీవితం ప్రస్తుత సమాజానికి దిక్సూచిగా చెప్పొచ్చన్నారు. రైతాంగ సమస్యలపై ఆయన చేసిన పోరాటంలో భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. తాను పుట్టిన కుటుంబ నేపథ్యాన్ని మర్చిపోకుండా అవకాశం వచ్చిన ప్రతిసారి ఆరుగాలం కష్టించి పనిచేసే రైతాంగం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన ఆయన స్ఫూర్తి ఉత్తరాంధ్ర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందనటంలో అతిశయోక్తి లేదన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని వెల్లడించారు.

గొర్రిపాటి బుచ్చి అప్పారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జి.మాడుగుల, శృంగవరపుకోట, బొబ్బిలి ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, కోళ్ల లలితకుమారి, బేబినాయన, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, తాటిపూడి రిజర్వాయర్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు కె.జగన్నాథరావు, బుచ్చి అప్పారావు కుటుంబసభ్యులు రమణమ్మ, బాలగంగాధర్ తిలక్, రమాదేవి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ ప్రగతికి కృషి

జెఎన్‌టియుజివి విసిగా బాధ్యతలు స్వీకరించిన వి.వి.సుబ్బారావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జెఎన్‌టియు గురజాడ విజయనగరం నూతన వైస్ ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వి. వెంకట సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా యూనివర్శిటీలోని జవహర్‌లాల్ నెహ్రూ, గురజాడ అప్పారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అనుబంధ కళాశాలల ప్రతినిధులు, విద్యావేత్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేసేందుకు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జెఎన్‌టియు-జివి సమగ్ర అభివృద్ధి దిశగా విశ్వవిద్యా ప్రగతికి కృషి చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు చెప్పారు. విజయనగరం వంటి విద్య, సాహిత్యం, కళలు, సాంస్కృతిక పునరుజ్జీవనాలకు పేరుగాంచిన నగరంలో ఉపకులపతిగా సేవ చేసే అవకాశం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యూనివర్శిటీలో పారదర్శకతను నెలకొల్పడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

జెఎన్‌టియుజివి విసిగా బాధ్యతలు స్వీకరిస్తున్న వి.వి.సుబ్బారావు

మినీ అంగన్వాడీలకు మెయిన్ వర్కర్లుగా

ప్రమోషన్లు కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి -కంటోన్మెంట్

జిల్లాలో మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా ప్రమోషన్ కల్పించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు వి. లక్ష్మి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ యూనియన్ గా మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్ గా చేయాలని దశలవారీగా అనేక పోరాటాలు చేసామన్నారు. పోరాట ఫలితంగా పదో తరగతి పాస్ అయిన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ ప్రభుత్వ ఇటీవల జీవో జారీ చేసిందన్నారు. జాయిన్ అయినప్పుడే 10వ తరగతి సర్టిఫికెట్లు సమర్పించినప్పటికీ అధికారులు సరిగా చూడగా 10వ తరగతి లోపు చదివినట్లుగా ఆన్‌లైన్‌లో తప్పుగా పొందుపరిచారన్నారు. అందువల్ల అర్హత కలిగిన చాలామంది అంగనవాడీ వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. వీరందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి. పైడిరాజు, అంగన్వాడీ వర్కర్లు టి.లక్ష్మీకుమారి, జి.ఉష, రమణ తల్లి, బి.వెంకటలక్ష్మి, పి.పెంటమ్మ, బి.వెంకటలక్ష్మి, వి.సత్యవతి, డి.భవాని, డి.సరస్వతి, తదితరులు పాల్గొన్నారు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నాయకులు

ఉధృతంగా ప్రవహిస్తున్న ఏడొంపులగెడ్డ

పొంగి ప్రవహిస్తున్న ఏడొంపులగెడ్డ

2 గ్రామాలకు రాకపోకలు కట్

ప్రజాశక్తి-రామభద్రపురం

మండలంలో సోమవారం కురిసిన వర్షానికి పాతరేగ, కొత్తరేగ గ్రామాల మధ్య ఉన్న ఏడొంపులగెడ్డ పొంగి ప్రవహించింది. దీంతో రెండు గ్రామాల రాకపోకలు స్తంభించాయి. కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఈ రెండు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా వర్షాకాలంలో సమస్య తలెత్తుతోందని, ఇక్కడ కాజ్‌వే నిర్మించాలని అధికారులను ఎన్నిసార్లు కోరినా ఫలితం లేకపోతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని కోరారు.

పిజిఆర్‌ఎస్‌కు హాజరు కావాల్సిందే

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రామసుందర్‌రెడ్డి

మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు కలెక్టర్ సూచన

ప్రజాశక్తి-కంటోన్మెంట్

జిల్లాలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్‌ల్ సిస్టమ్ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు మండల, మున్సిపల్ స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లేదా జూమ్ లింక్ ద్వారా తప్పనిసరిగా హాజరు కావాల్సిందేనని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేసారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో మరింత సమర్థత, పారదర్శకత చూపాలని సూచించారు. ఫిర్యాదుల రీ ఓపెనింగ్ ఎక్కువగా ఉన్నాయని, రెండు వారాలలో ఫిర్యాదుల రీ ఓపెనింగ్ శాతం గణనీయంగా తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రోజుకు కనీసం 60 కాల్స్ చేసి ఫిర్యాదు దారుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. అధికారులు తమ పనితీరులో మెరుగుదల కనిపించాలన్నారు.

అంతకుముందు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 184 ఫిర్యాదులు అందగా, రెవెన్యూకు సంబంధించి 69 ఫిర్యాదులు, డిఆర్‌డిఎకు సంబంధించి 28 ఫిర్యాదులు ఉన్నాయి. ఫిర్యాదులు స్వీకరించిన వారిలో డిఆర్‌ఒ ఎస్. శ్రీనివాసమూర్తి, ప్రత్యేక ఉపకలెక్టర్లు మురళి, వెంకటేశ్వరరావు, నూకరాజు, ప్రమీల గాంధీ, రాజేశ్వరి, కళావతి ఉన్నారు.

అర్జీదారు సమస్యను అర్థం చేసుకోవాలి

అర్జీదారు సమస్యను పూర్తిగా అర్థం చేసుకోవాలని, వారు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని అప్పుడే వారికి సంతృప్తి కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్‌ఎస్ వినతుల పై కలెక్టర్ సమీక్షించారు. వినతులపై స్వయంగా సంబంధిత అధికారే ఎండార్స్మెంట్ వేయాలని, కింది స్థాయి అధికారులకు అప్పజెప్ప కూడదని తెలిపారు. వారి శాఖకు సంబంధం లేని వినతులను సంబంధిత శాఖలకు పంపాలని స్పష్టం చేశారు. అర్జీదారుని శత్రువు లా చూడకూడదని, తన అవసరం కోసం మన పై నమ్మకంతొనే వస్తారని, మానవతా దృక్పథంతో అర్జీలను పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ శ్రీనివాస మూర్తి, సిపిఒ బాలాజీ, డిప్యూటీ కలెక్టర్ మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నెరవేరిన చిల్లపేట, దుప్పాడ ప్రజల కల

రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయనగరం కోట

విజయనగరం మండలం చిల్లపేట గ్రామం నుండి దుప్పాడ వరకు రూ.1.90 కోట్ల అంచనా వ్యయంతో సుమారు మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల రెండు గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ పాలవలస యశస్విని, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, విజయనగరం పట్టణ అధ్యక్షులు గంటా రవి, ప్రధాన కార్యదర్శి కోదండరాం, మండల పార్టీ అధ్యక్షులు గంటా పోలి నాయుడు, కార్యదర్శి పాశి అప్పలనాయుడు , ఎంపిటిసిలు రాజేష్ బాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, రాష్ట్ర యాదవ్ కార్పురేషన చైర్మన్ ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, చిల్ల పేట గ్రామ సర్పంచ్ బూరాడ దేవి ప్రసన్న, కోదండ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి

ఐటిఐలో సోలార్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సోలార్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సోమవారం ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన అద్విక్ ఫౌండేషన్ సిఎస్ఆర్ నిధులు సుమారు ఏడు లక్షల రూపాయలతో ఈ సోలార్ ల్యాబ్ ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపాల్ టివి గిరి సోలార్ ల్యాబ్ ద్వారా ఐటిఐ పిల్లలకు ప్రత్యేకంగా సోలార్ పై శిక్షణ ఇచ్చి ఉద్యోగాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అద్విక్ ఫౌండేషన్ ఎమ్‌డి రవి, కమల్ హాజరయ్యారు. అనంతరం ఆన్‌లైన్ క్లాసుల నిమిత్తం ఏర్పాటు చేసిన విజువల్ క్లాస్ రూమ్‌ను కూడా సందర్శించారు. టైచి క్యాస్ట్ టెక్ సూళ్లూరుపేట నుండి సిఎస్ఆర్ నిధుల క్రింద 10 కంప్యూటర్ల లతోపాటుగా ఐటి ల్యాబ్‌ను సందర్శించారు. ఐటిఐ పిల్లలకు కొత్తవలస శారద స్టీల్స్ స్పాన్సర్ చేసిన ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ ని సందర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొద్దల నర్సింగరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో పతకాల పంట

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి జిల్లా అండర్ 14 బాల, బాలికలు తైక్వాండో పోటీల్లో జిల్లా క్రీడాకారులు మొట్ట మొదటి పతకాలు అందించారు. బాపట్ల జిల్లా రేపల్లిలో ఈ నెల 10,11,12 తేదీల్లో జరిగిన అండర్ 14 స్కూల్ గేమ్స్ పోటీల్లో ఒక గోల్డ్, నాలుగు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిని జిల్లా విద్యా శాఖ అధికారి యు మాణిక్యం నాయుడు, ఇతర అధికారులు అభినందించారు.

పారా రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో ప్రతిభ

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏలూరు వేదికగా నిర్వహించిన 7వ రాష్ట్ర పారా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన పారా స్విమ్మర్స్ ప్రతిభ కనపరిచారని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ తెలిపారు. సీనియర్ మెన్ విభాగంలో (ఎస్ 8) జాగరణ సత్యనారాయణ 50 మీటర్లు బెస్ట్ స్ట్రోక్ పోటీల్లో సిల్వర్ మెడల్, 50 మీటర్లు ఫ్రీ స్టైల్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించగా, సబ్ జూనియర్ ఉమెన్స్ విభాగంలో ప్రియాంకదాస్, మౌనిక 50 మీటర్లు ఫ్రీ స్టైల్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించారు. విజేతలను ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి. రామస్వామి అభినందించారు.

మహిళల రక్షణకు శక్తి యాప్

ప్రజాశక్తి-విజయనగరంలీగల్

మహిళల రక్షణకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.భబిత తెలిపారు. సోమవారం జిల్లా కోర్టు పరిధిలో ఉన్న అన్ని కోర్టులలో ఉన్న మహిళా సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి యాప్ ద్వారా మహిళలు అత్యవసర రక్షణ, సహాయం కోసం యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపాఉ. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ కె.నరసింహమూర్తి, ఎస్ఐ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం : ఎస్‌పి

ప్రజాశక్తి -కంటోన్మెంట్

ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ఎస్‌పి ఎఆర్ దామోదర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి 40 ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు పిజిఆర్‌ఎస్ నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి పి.సౌమ్యలత, ఎస్‌బి సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్‌బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

జిఎస్‌టిపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

తగ్గించిన జిఎస్‌టి శ్లాబులపై ప్రతీఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నులశాఖ జాయింట్ కమిషనర్ జి.నిర్మలాజ్యోతి కోరారు. అన్నివర్గాలకు మేలు చేసేలా జిఎస్‌టి శ్లాబులను నాలుగు నుంచి రెండుకు ప్రభుత్వం తగ్గించిందని, ఈ ఫలాలను వినియోగదారులకు అందించే ఉద్దేశ్యంతో విస్తత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా సోమవారం మహారాజా డిగ్రీ కళాశాలలో సెమినార్‌ను నిర్వహించారు. అనంతరం జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. కోటవద్ద జిల్లా పరిషత్ సిఇఒ బివి సత్యనారాయణ జెండాఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్మికశాఖ డిసిఎల్ ప్రసాదరావు మాట్లాడారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, ఏసిటిఓలు, కార్మికశాఖ అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రయోజనం కలిగించేలా జిఎస్‌టి స్లాబ్‌ల సవరణ

అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య చెప్పారు. ప్రభుత్వ సంగీత కళాశాలలో రెండు రోజుల ప్రదర్శన, విక్రయాలు జరిగాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. సామాన్యులు ఉపయోగించే 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబు పరిధిలోకి చేర్చారని, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలను 18 శాతం పరిధిలోకి తెచ్చారని, ఆరోగ్యభీమాపై పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. కార్యక్రమంలో జిఎస్‌టి జాయింట్ కమిషనర్ జి. నిర్మల జ్యోతి, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి -కంటోన్మెంట్

విజయనగరం సబ్ డివిజనులో ఈనెల 13 నుంచి నవంబర్ 11 వరకు సెక్షన్ 30 పోలీసు చట్టాన్ని అమలు చేస్తున్నామని విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఆర్.గోవిందరావు తెలిపారు. సెక్షను 30 అమలులో ఉన్నందున పోలీసుశాఖ అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం నిషేదమన్నారు. ధర్నాలు, ర్యాలీలు, సమావేశాలు, నిరసనలు తెలిపేందుకు ముందుగా విజయ నగరం డిఎస్‌పి కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని, అనుమతులు పొందాలన్నారు.

మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీకి 16న కౌన్సిలింగ్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సర్వజన ఆసుపత్రి ఆధ్వర్యంలో 20 కేటగిరీలలో మొత్తం 91 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈనెల 16న కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.దేవి మాధవి తెలిపారు. డెంటల్ టెక్నీషియన్, ఓటీ టెక్నీషియన్, ల్యాబ్ అటెండంట్, స్టోర్ అటెండంట్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రికల్ హెల్పర్, ఆఫీస్ సబార్డినేట్ కేటగిరీలకు సంబంధించిన కౌన్సెలింగ్ జాబితాలు జిల్లా అధికారిక వెబ్‌సైట్లలో (http://vizianagaram.nic.in, http://vizianagaram.ap.gov.in) అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, విజయనగరం కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికేట్ల పరిశీలన, కౌన్సెలింగ్ కోసం హాజరు కావాలని ఆమె కోరారు.

ఐటిఐలో ఐదో విడత ప్రవేశాలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లాలోని 3 ప్రభుత్వ , 25 ప్రైవేటు ఐటిఐలలో ఐదో విడత ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐటిఐ జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ టివిగిరి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నేరుగా iti.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈనెల 16 మధ్యాహ్నం 2గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రాసెస్ అయిన తర్వాత వచ్చిన యూనిక్ నెంబర్‌తో 16వ తేదీ సాయంత్రం 4గంటలలోపు దగ్గరలో ఉన్న గవర్నమెంట్/ప్రైవేట్ ఐటిఐ కి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్లి వెరిఫికేషన్ ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని తెలిపారు.

17న ఉదయం 9గంటలకు అన్ని ఐటిఐలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 9441518355, 9849944654, 7780658035 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-బొబ్బిలి

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించవద్దని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి కోరారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఆర్థిక పురోగతి కోసం పన్ను లేని ఖాళీ స్థలాలను గుర్తించి పన్నులు వేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. కొలతల ప్రకారం పన్నులు వేయాలన్నారు. సమావేశంలో ఆర్ఓ నాగరాజు, ఆర్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

కొత్తవలస జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతిలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు గడువును ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ వి.దుర్గాప్రసాద్ తెలిపారు.

కుమ్మపల్లిలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటుచేశారు. 22 పశువులకు చూలు తనిఖీలు, 10 కృత్రిమ ధారణ ఇంజక్షన్లు, 15 గర్భకోశ వ్యాధులకు, సాధారణ వ్యాధులకు పశువైద్యాధికారి కె.గాయత్రి వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ విద్య తప్పనిసరి

ప్రజాశక్తి-గంట్యాడ

మూడేళ్లు దాటిన చిన్నారులంతా ప్రీస్కూల్ విద్యను తప్పనిసరిగా నేర్చుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ అన్నారు. సోమవారం బుడతనాపల్లి అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆటపాటల ద్వారా విద్య నేర్చుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని చెప్పారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి సుధారాణి, అంగన్వాడీలు కృష్ణమ్మ, మదీనా, రాజేశ్వరి పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి-గంట్యాడ

మండల కార్యాలయంలో పంట కోత ప్రయోగాలపై సోమవారం డిఎస్ఓ రామచంద్ర.. రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి కూలంకషంగా సభ్యులతో అవగాహన కల్పించారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది గోపీరాజు.. బీమా పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.శ్యామ్కుమార్, ఎఎస్ఓ రాజేశ్వరి, ఎఇఒలు హైమావతి, సునీల్ పాల్గొన్నారు.

గవాయ్పై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్పిఎస్, ఎంఇఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడమంటే రాజ్యాంగం మీద దాడి చేసినట్టేనని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి పొందూరు రామారావు , ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకి అప్పలస్వామి, జిల్లా జాయింట్ సెక్రెటరీ బోనెల రవి, తెర్లాం మాజీ ఎంపిపి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బాణసంచా అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

ప్రభుత్వ అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఒ రామ్మోహనరావు అన్నారు. స్థానిక ఆర్డిఒ కార్యాలయంలో సోమవారం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలిక లైసెన్స్తో క్రాకర్స్ అమ్మినా, తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. డ్రమ్ము, ఇసుక ఉంచాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో వ్యాపారులు పాల్గొన్నారు.

సమావేశంలో సూచనలు ఇస్తున్న ఎంపిడిఒ సూర్యనారాయణ

పిజిఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష

ప్రజాశక్తి-వేపాడ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) దరఖాస్తులపై ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ సమీక్షించారు. గ్రామ సచివాలయాల వారీగా దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో దరఖాస్తులపై నివేదికలు అందజేయని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. సమావేశంలో ఇఒపిఆర్డి రవికుమార్, ఎపిఒ ఆదిలక్ష్మి, ఎపిఎం, వ్యవసాయ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ ప్యాలెస్ను మ్యూజియంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశాఖలోని రుషికొండ ప్యాలెస్ను శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక మ్యూజియంగా తీర్చిదిద్దాలని యువసమ్మేళనం ప్రతినిధులు కె.అభిమన్యు పేర్కొన్నారు.ఈమేరకు సోమవారం విజయనగరంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన భవనం వృథా కాకూడదన్నారు. వ్యాపారకేంద్రంగా వినియోగించడం వలన ప్రయోజనకరంగా ఉండదని, అందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. భావి యువతకు, విద్యార్థులకు విజ్ఞాన మార్గదర్శిగా నిలపాలన్నారు. మ్యూజియం ఏర్పాటుకు మద్దతునిచ్చే ప్రజలు మీఅభిప్రాయాన్ని rushikonda@aptdc.inకు అక్టోబర్ 17 లోగా తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు పొట్టేల ప్రశాంత్, శ్రీకాంత్, దివ్య, ఇషాక్, తేజ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యువ సమ్మేళనం ప్రతినిధులు

కల్తీ మద్యం అరికట్టాలని వైసిపి నిరసన

ప్రజాశక్తి - గజపతినగరం

కల్తీ మద్యాన్ని అరికట్టాలని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యాన గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా నిరసన తెలిపారు. అనంతరం గజపతినగరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్దన్రావుకు కల్తీ మద్యం, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బొబ్బిలి : కల్తీ మద్యాన్ని నియంత్రించాలని ఎక్సైజ్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్ సిఐ పి.చిన్నంనాయుడుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు శంబంగి వేణుగోపాల్, రామభద్రపురం జెడ్పిటిసి సరస్వతి, మున్సిపల్ మాజీ చైర్మన్ సావు మురళి, మాజీ వైస్ చైర్పర్సన్ జి.రమాదేవి పాల్గొన్నారు.

నకిలీ మద్యాన్ని అరికట్టాలి

విజయనగరం టౌన్ : రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టి,ప్రజలు ప్రాణాలు కాపాడాలని, నకిలీ మద్యం దందాపై సిబిఐ విచారణ జరపాలని వైసిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కోలగట్ల శ్రావణి డిమాండ్ చేశారు. సోమవారం వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక కంటోన్మెంట్ జంక్షన్ నుంచి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎక్సైజ్శాఖ అధికారిఇక వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా మహిళ అధ్యక్షులు గదుల సత్యలత, నాయకులు పిన్నింటి కళావతి, కార్పొరేటర్లు సంతోషి, పద్మావతి, దుప్పాడ సునీత, పట్టా ఆదిలక్ష్మి, బోనుల ధనలక్ష్మి, దాసరి సత్యవతి, రేగాన రూప దేవి, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో నిరసన తెలుపుతున్న వైసిపి మహిళా నాయకులు, కార్యకర్తలు

శృంగవరపుకోట : పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యాన వైసిపి నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం ఎక్సైజ్ సిఐ రాజేష్కు వినతి పత్రాన్ని అందజేశారు.

ఎస్.కోటలో ఎక్సైజ్ అధికారికి వినతినిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

విజయనగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైసిపి మహిళా విభాగం నాయకులు

నకిలీ మద్యం వద్దు..

ప్రభుత్వ మెడికల్ కళాశాలలే ముద్దు

నెల్లిమర్ల : నకిలీ మద్యం వద్దు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ముద్దు అంటూ వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేసి ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం అందజేశారు. సోమవారం నకిలీ మద్యం అరికట్టాలని కోరుతూ వైసిపి ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయిలో నిరసన వ్యక్తం చేసి ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ స్టేషన్లో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ పరిశీలకులు నెక్కల నాయుడుబాబు, నాయకులు గదల సన్యాసినాయుడు, చిక్కాల సాంబశివరావు, చిక్కాల అరుణకుమారి, మత్స సత్యనారాయణ, ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, లెంక లక్ష్మణరావు, సారికి వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, సముద్రపు రామారావు, డి.గిరిబాబు, రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీపురుపల్లి: చీపురుపల్లిలో పంచాయతీ ఆఫీస్ నుంచి వైసిపి పార్లమెంట్ పరిశీలకులు కిల్లి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు, మూడు రోడ్ల జంక్షన్ మీదుగా ఎక్సైజ్ కార్యాలయం వరకూ కల్తీ మద్యానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ సిఐ చక్రవర్తికి వినతినిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.వి సూర్యనారాయణ రాజు, ఎంపిపిలు పొట్నూరు ప్రమీల, ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పిటిసిలు వలిరెడ్డి శిరీష, సీర అప్పలనాయుడు, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, కరిమజ్జి శ్రీనివాసరావు, ధన్నాన జనార్దన్, పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారినాయుడు, స్వామినాయుడు, బమ్మిడి కార్తీక్, ముళ్ళు రాంబాబు నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

విఒఎలపై రాజకీయ వేధింపులు ఆపాలని ధర్నా

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

వెలుగులో పని చేస్తున్న విఒఎలపై రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక మండల సమాఖ్య కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకర్రావు, ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాల్ మాట్లాడుతూ పారాది గ్రామంలో విఒఎ ఉత్తరావల్లి ఉమావెంకటేశ్వరి నిజాయతీగా పనిచేస్తున్నా.. రాజకీయ కారణాలతో తొలగించడం అన్యాయమన్నారు. విఒఎను తొలగించాలంటే గ్రామ సమాఖ్య తీర్మానం ఉండాలని, ఆమెకు ముందుగా నోటీసు ఇవ్వాలని, ఇవేవీ పాటించకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకొని చిరుద్యోగిని తొలగించడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో సిఐటియుతో జరిగిన చర్చల్లో రాజకీయ కారణాలతో ఎవరినీ తొలగించబోమని ప్రకటించి, బొబ్బిలి మండలంలో రాజకీయ కారణాలతో తొలగించడం దుర్మార్గమన్నారు. అనంతరం ఎపిఎం భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.

సత్య కళాశాల ఎన్సిసి బాలుర విభాగం ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

స్థానిక తోటపాలెం పరిధిలో గల సత్య డిగ్రీ, పిజి కళాశాలలో ఎన్సిసి బాలుర విభాగం ఎంపిక ప్రక్రియను అయోధ్య మైదానంలో 13(ఎ) బాయ్స్ విశాఖ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ నీరజ్ కుమార్, సుబేదార్ దేవేందర్ సింగ్, హవల్దార్ ఆనంద్ సింగ్, హవల్దార్ రామ్ ప్రసాద్, హవల్దార్ కులదీప్ కాల, జిసిఎల్ దివ్య దుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో వందమంది పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు, ఎన్సిసి అధికారులు, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్, యన్ సి సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మాజీ ఆర్మీ ఉద్యోగి రాజశేఖర్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జరజాపు పేట 18వార్డులో మాజీ ఆర్మీ ఉద్యోగి కాళ్ల రాజశేఖర్ 10వ తరగతి విద్యార్థులకు రూ.40వేలు విలువైన స్టడీ మెటీరియల్ను సోమవారం ఉచితంగా అందజేశారు. తను ఆర్మీ నుంచి పదవి విరమణ చేసినప్పటి నుంచి విద్య పరమైన, ఇతర సహాయం కోసం స్వంతంగా ఖర్చు చేసి సేవా కార్యక్రమం చేస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

17న ఎస్.కోటలో మహాధర్నా

ప్రజాశక్తి-వేపాడ

రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల సాధనకు అంబేద్కర్ విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల17న శృంగవరపుకోటలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్టు బహుజన కళామండలి సభ్యులు ఆతవ నాగరాజు, డప్పు రాజు తెలిపారు. ఈ మేరకు మండలంలోని ఆతవ గ్రామంలో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆతవ సింహాచలం, చప్ప నూకరాజు, కెర్రి ఈశ్వరరావు, గాడి ఈశ్వరరావు, చప్ప చినదేముడు, ఆతవ సూర్యనారాయణ పాల్గొన్నారు.

చినగుడిపాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-వేపాడ

చినగుడిపాలలో నల్లబిల్లి, చినగుడిపాల ఉమ్మడి గ్రామాల మాజీ సర్పంచ్ ఎస్.బి జనాదేవ్ రూ.6 లక్షలతో ఏర్పాటుచేసిన సురేశ్వరి వాటర్ ప్లాంట్ను సోమవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు తప్పనిసరన్నారు. ఈ సందర్భంగా ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటుచేసిన జనాదేవ్ను అభినందించారు. జనాదేవ్ మాట్లాడుతూ పంచాయతీలో ప్రతి ఇంటికీ ఒక కేన్తోపాటు నీటిని ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు, ఇఒపిఆర్డి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు గుమ్మడి భారతి, జనసేన నాయకులు సుంకర అప్పారావు, జనపరెడ్డి ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి వి.జగ్గుబాబు, ముక్కా రామకృష్ణ, సిరికి రమణ, గొర్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ కేన్ను అందజేస్తున్న ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్

జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట

పలుచోట్ల అవగాహన సదస్సులు, ర్యాలీలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట కలగనుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్టి 2.0పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. జిఎస్టి సంస్కరణల ద్వారా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు. అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సతీష్, స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, జిఎస్టి అధికారి రాము, శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, పార్టీ పట్టణ అధ్యక్షులు నానిగిరి రామనాజీ, బీశెట్టి అరుణ, సర్పంచులు గనివాడ సన్యాసినాయుడు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సచివాలయ సిబంది

గజపతినగరం : సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్పై అవగాహన కల్పిస్తూ గజపతినగరంలో ర్యాలీ చేపట్టారు. ఈర్యాలీని ఎంపిడిఒ కళ్యాణి ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జిఎస్టిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీల గాంధీ, ఇఒపిఆర్డి జనార్దన్రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గూగుల్ రాకతో ఉద్యోగావకాశాలు

మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

ప్రజాశక్తి - భోగాపురం

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్కు శుభపరిణామం అని దీంతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగవకాశాలు లభిస్తాయని ఎపి మార్క్ఫెడ్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. పోలిపల్లి గ్రామంలో తన నివాసం వద్ద ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖకు గూగుల్ ను తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా సిఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ను తీసుకురావడం గొప్ప విషయమన్నారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోటరావు, పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి, ఎంపిటిసి పిడుగు వెంకటసత్యం, ఎఎంసి డైరెక్టర్ గరి వెంకటరమణ, టిడిపి మండల ఉపాధ్యక్షులు కోలా రామసూరి, మండల తెలుగుయువత అధ్యక్షులు మౌళి వర్మ, మండల రైతు అధ్యక్షులు రీసు రమణ తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో నా కుమారుడిని హత్య చేశారు

మృతుడి తల్లిదండ్రుల ఆరోపణ

ప్రజాశక్తి - చీపురుపల్లి

అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో తన కుమారుడు ఎలకల రాము (26)ను పని ఇచ్చిన యజమాని వండాన సన్యాసిరావు పథకం ప్రకారం హత్య చేసి నేలబావిలో పడేసారని మృతుని తల్లిదండ్రులు ఎలకల రమేష్, తులసితో పాటు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం చీపురుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 9న పుర్రాయివలస సమీపంలోని నేలబావిలో రాము శవమై తేలిన తేలాడని, దీనికి వెనుక జరిగిన హత్య కుట్రను కుటుంబ సభ్యులు వివరించారు. మండలంలోని పత్తికాయవలసకు చెందిన రాము నాలుగేళ్లగా సన్యాసిరావు వద్ద పొక్లైనర్ ఆపరేటర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన యజమాని సన్యాసిరావు కుటుంబంతో సన్నిహితంగా ఉండేవాడు. రాము ఈ నెల 8న యథావిధిగా పనికి వెళ్ళాడు. రోజూ సాయంత్రం ఇంటికి చేరుకునే రాము ఆ రోజు రాత్రికి రాకపోవడంతో యజమానిని అడిగాం. తాను కలక్షన్ నిమిత్తం బాతువ వెళ్లానని రాము పని ముగించుకొని ఇంటికి వచ్చేసాడని పొంతన లేని కథనాలు చెప్పాడు. పైగా రెండు రోజులు పాటు మాతో పాటే వెతుకులాట ప్రారంభించాడు. వాస్తవంగా బుధవారం సన్యాసిరావు ఊర్లోనే ఉండి పథకం ప్రకారం హత్యకు రూపకల్పన చేశాడు. మరుసటి రోజున చీపురుపల్లి, వెంకటాపురం, లావేరు, రణస్థలం తదితర ప్రాంతాల్లో మాతో పాటు వెతుకులాటలో పాల్గొన్నాడు. రాము పనిచేస్తున్న ఇటుక బట్టీల సమీపంలో గల నేలబావి వైపు మమ్మల్ని వెళ్లనీయకుండా సన్యాసిరావు కట్టుకథల అల్లి పక్కతోవ పట్టించాడు. తన వద్ద నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ జీతాలు సరిగా ఇచ్చేవాడు కాదు. జీతాల కోసం నిలదీస్తే ఇటీవల నాలుగైదు సార్లు చేయి చేసుకున్నాడు. ఇతర ప్రాంతాల్లో గల తమ బంధువులు వద్ద కూడా రాముని ఎప్పటికైనా తాను చంపి తీరుతానంటూ హెచ్చరికలు చేశాడు అని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతోనే పథకం ప్రకారం రాముని చంపి నేలబావిలో పడేసారని ఆరోపిస్తూ విలపించారు. రాముకు ఈత వచ్చుని అటువంటి వ్యక్తి ఎలా మరణిస్తాడని అనుమానం వ్యక్తం చేశారు. పథకం ప్రకారం జరిపిన హత్య పైన పోలీస్ ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి హత్యకు పాల్పడిన సన్యాసిరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొడుకు కుటుంబ పోషణపై ఆధారపడి బతుకుతున్న తమకు పెద్దదిక్కు కోల్పోయమంటూ బాధితులు బోరును విలపించారు. పోలీస్ అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM. O.S 98/2024

Between:
State Bank of India, Vizianagaram, Cantonment branch, represented by its Chief Manager, SHAIK SHAMEEM BANU ....Plaintiff
And:
1. P. Padma Latha
2. P. Pratap Rao (Akhil)
(Legal Heirs of the deceased borrower) .... Defendant

Hearing Date: 22-10-2025

To,
Defendant No.1: P. Padma Latha W/o Shekar Rao Poorna Chandra Pratapa Rao (Late) @ Pratap Rao Poorna chandra Shekara Rao Employee of Eastern Power Distribution Company of AP Ltd., Resident D.No.4-2-49, Kotha Agraharam, 1st lane, Near ICICI Bank, Vizianagaram.

Please take notice that the above matter is posted to **22-10-2025**. You shall appear in person or through your Advocate, by **10.30 AM,** failing which the matter will be decided Ex Partee.

PVS PRASAD, B.Com.,B.L,
Advocate for the Plaintiff
Vizianagaram.Cell: 7799955633

క్షుద్ర పూజలతో భయాందోళన

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని పెద్ద తాడివాడ పంచాయతీ ఊడికలపేట గ్రామంలో ఆదివారం రాత్రి మనిషి పుర్రెతో క్షుద్ర పూజలు చేయడం ఇంటి యజమాని పొట్టి పైడయ్యతో పాటు గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పైడయ్య ఇంటి గుమ్మం ముందు గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గులు వేసి మనిషి పుర్రెను పెట్టి కుంకుమ పసుపులతో పూజలు చేసి వెళ్లిపోయారు. ఇంటి యజమాని ఉదయం లేచి చూసేసరికి గుమ్మం ముందు మనిషి పుర్రెతో క్షుద్రపూజలు చేసి ఉండడంతో భయాందోళన చెందారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు.



మంత్రి మనోహర్ను కలిసిన అవనాపు విక్రమ్

నాదెండ్లను కలిసిన విక్రమ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ను సోమవారం విశాఖపట్టణంలో జనసేన జిల్లా నాయకులు అవనాపు విక్రమ్ మర్యాద పూర్వకంగా కలిసారు. విజయనగరం జిల్లాలోని జనసేన పార్టీని బలోపేతం చేసుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో అవనాపు విక్రమ్తో పాటు సాలూరు నియోజకవర్గ జనసేన నాయకులు జరజాపు సూరిబాబు ఉన్నారు.

గ్రామాల్లో పంట కోత ప్రయోగాలు

ప్రజాశక్తి - గుర్ల

మండలంలో వరి పంట దిగుబడులపై పంట కోత ప్రయోగాలు చేపడతామని ఇంచార్జ్ వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. సోమవారం తహశీల్దార్ పి.ఆదిలక్ష్మీ అధ్యక్షతన రెవెన్యూ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్లుకు శిక్షణ నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 80 చోట్ల పంట కోత ప్రయోగాలను నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ముందుగా ఎంపిక చేసిన సర్వే నంబర్లను పరిశీలించి, పంట దశకు వచ్చిన తరువాత నిర్దేశించిన కొలతలు ప్రకారం పంటను కోసి దిగుబడులను గుర్తించాలన్నారు. పంట నష్టం జరిగిన ప్రదేశాలలో వాటిని కూడా గుర్తించి పై అధికారులకు పూర్తి నివేదికలను అందజేయాలన్నారు. ఎఎస్ఒ సత్యనారాయణ, విఎఎలు, విఎస్లు సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న నర్సమ్మ

దాతలు సహకారం అందించాలి

ప్రజాశక్తి-విజయనగరం కోట

గ్రామంలో ప్రతిష్టాత్మకంగా రామాలయ నిర్మాణానికి దాతల సహకారం అవసరమని చిల్లపేట గ్రామ సర్పంచ్ దేవి ప్రసన్న, టిడిపి నాయకులు కోదండరామ్ తెలిపారు. ఇప్పటి వరకు 60శాతం కోవెల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. కోవెల పూర్తి నిర్మాణానికి రూ.50లక్షలు అవసరమవుతుందన్నారు. గ్రామానికి చెందిన తలారి నర్సమ్మ ఈ సందర్భంగా రూ.5వేలు సహాయం అందజేశారు.

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -కంటోన్మెంట్

మండలంలోని ముడిదాం గ్రామానికి చెందిన కె.ఆదినారాయణ(76) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ పోలీసులు కథనం ప్రకారం.. ముడిదాం గ్రామానికి చెందిన ఆదినారాయణ చాలా కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నాడు. బాధలు భరించలేక ఈనెల 5న ఇంట్లో పురుగుల మందు తాగాడు. బంధువులు జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.రూరల్ ఎఎస్ఐ రెహమాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IV ADDITIONAL DISTRICT JUDGE CUM SC & ST COURT M.V.O.P: 198/2024

Between:-
Kalaga Yellamma .....Petitioner
And:-
Lade Sarath Chandra and another .....Respondents

NOTICE

R-1: Lade Sarath Chandra S/o venkata ramana murthy, aged 30 years, r/at D. No: 5-449, Palakonda Road, Saradhi Rajam village, Rajam mandal, Srikakulam District

Please take notice that the above matter stands posted on **22-10-2025** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **22-10-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

K. SATYAVANI
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9985109366.